‘శారద’ ఆ పేరంటే ఆ కాలనీ వాసులందరికీ చాలా యిష్టం.

ఆ పేరు బాగుందని యిష్టం కాదు. ఆ పేరు కల వ్యక్తంటే యిష్టం అందరికీ. పిల్లంటే! అలా ఉండాలి ఎంత అణుకువ ఎంత నెమ్మది అసలు యింటి దగ్గర దించిన తల మరలా తిరిగి వచ్చి యింటి దగ్గరగాని ఎత్తదు. ఈ రోజుల్లో శారద లాంటి పిల్లలు చాలా అరుదు. మాకు ఉన్నారు మాయదారి పిల్లలు ఒకపని చెప్తే పది పనులు చేయిస్తారు తమ చేత. అదే శారద అయితే యింటెడు చాకిరి చేస్తుంది. తల్లికి ఏపనీ చేసే అవకాశమే ఇవ్వదు. తండ్రికి న్యూస్ పేపరు దగ్గర్నుండి, తల్లికి పాలప్యాకెట్ వగైరా అన్నీ తనే తెస్తోంది. శారద లాంటి ఒక్క పిల్ల ఉన్నా చాలు అంటూ వాపోతుంటారు ఆ కాలనీవాసులు.

శారద శాస్త్రిగారమ్మాయి. శాస్త్రీ కాత్యాయినిలకు ఒక్కగా నొక్క కూతురు. అందాల బొమ్మ. చదువుల తల్లికి మారు పేరు. కాని ఒకటే లోపం. చిన్నతనంలోనే శారదకు పెండ్లి చెయ్యటం, వైధవ్యం నంభవించటం అంతా కలలో వరాయంలా జరిగిపోయింది. పెళ్ళప్పుడు పట్టుమని పదిహేనేళ్ళయినా నిండలేదు కాబట్టి శాస్త్రిగారు కూతురికి మరో పెళ్ళి చేసినా చెయ్యక పోయినా కనీసం చదివించి ప్రయోజకురాల్ని చెయ్యాలన్న తలంపుతో శారదని బాగా చదివించారు. భార్య ఎంత సణుగుతున్నా పట్టించుకోకుండా తండ్రి కోరిక మేరకు శారద బాగా చదివి అన్ని క్లాసులలోను ఫస్ట్ తెచ్చుకునేది. చివరకు బియ్యే యూనివర్సిటీ ఫస్ట్ తెచ్చుకుని పి.జి కోసం యూనివర్శిటీలో జాయిన్ అయ్యింది. తండ్రి ఆనంద పడ్డాడు ఆమె ప్రగతిని



చూసి. తల్లి మాత్రం "ఎందుకొచ్చిన చదువులండీ పెర్త పోయిన దాన్ని ఓ మూల కూర్చోబెట్టక తగుదునమ్మా అంటూ బళ్ళకని గుళ్ళకని తిప్పుతుంటే అసలే అందమయినది ఎవడన్నా మోహించి వెంట పడ్డాడంటే అంతే సంగతులు. ఇక నలుగురిలో మనం తలెత్తుకోగలమా నా మాట విని దాన్ని చదువు మాన్పించండి" అని నెత్తీ నోరు బాదుకునేది.

భార్య మాటలకి నవ్వుతూ కొట్టి పారేశారు శాస్త్రిగారు.

"పిచ్చిదానా! మన సంతోషం కోసం ఊహ తెలియని వయస్సులో దానికి పెళ్ళి చేశాం, అది కాస్తా దాని జీవితానికే లోటయ్యింది. దానికంటూ ఇక మనమేమి యివ్వలేం దాన్ని బాగా చదివించి దానికో మంచి భవిష్యత్తుని యివ్వాలని సంకల్పించాం. యిక జరిగేది దేవుడు చూసుకుంటాడు. నువ్వేమి బాధపడి చిక్కిపోనవసరం లేదు" అంటూ భార్యకి సర్ది చెప్పాడు.

"ఏమో ఏం చేస్తారో ఎంటో? మీరు మీ పిల్లా ఎలా పోతే నాకేంటి నా మనసులో ఉన్న భయం నేచెప్పా! అయినా నా మాట ఎప్పుడు పట్టించుకున్నారు గనుక మీరు" అంటూ రుసరుసలాడుతూ ఉండిపోయింది కాత్యాయిని.

భార్య మనసు తెలిసినవాడిగా నవ్వుకుంటూ ఉండిపోయాడు శాస్త్రి.

ఎప్పటిలానే శారద యూనివర్శిటీకి బయలుదేరుతుంటే కాత్యాయిని ఎదురొచ్చింది. "జాగ్రత్తగా వెళ్ళు తల్లీ దారినపోయే వెధవలు ఎదో వాగుతూ ఉంటారు. అవన్నీ పట్టించుకోకు. నువ్వేంటో నీ చదువెంటో అది మాత్రం చూసుకుని వస్తే చాలు" అని పది రకాల జాగ్రత్తలు చెప్పి పంపబోతూంటే.

యింతలో వాకిట్లో హాస్పిటల్ అంబులెన్స్ వచ్చి ఆగింది.

తల్లీ కూతుళ్ళిద్దరూ అలాగే చూస్తుండి పోయారు. ఎదురుగా కనిపించిన దృశ్యాన్ని .

"అయ్యో ఎమయ్యింది బాబు ఆయనకి, ఏంటిలా తీసుకు వచ్చారు, దేవుడా! నేనెప్పుడూ నిన్ను పూజిస్తానే నా మాంగల్యానికా నువ్వు పరీక్ష పెట్టావు" అంటూ పెద్దగా ఏడుస్తూ భర్తని సమీపించింది కాత్యాయిని.

'కంగారేమి లేదమ్మా శాస్త్రిగారికి కొంచెం ఒంట్లో బాగోలేదు అందుకనే తీసుకొచ్చాం' అంటూ శాస్త్రిగార్ని మంచం మీద పడుకోబెడుతూ చెప్పారు. ఆఫీసు నుండి శాస్త్రిగార్ని తీసుకువచ్చిన వాళ్ళు.

"వంట్లో బాగోలేదంటారేంటయ్యా ఆయన కాళ్ళు చేతులు అలా ప్రక్కకి తిరిగిపోయి ఉంటేను. ఓసీ శారదా మీ నాన్నగార్కి పక్షవాతం వచ్చినట్టుందే. చీమకి కూడా అపకారం చెయ్యని



## ఫలించని ప్రయత్నం

*రచన బెంగాలీ భామ. ఇ.వి.వి. దర్శకత్వంలో చాలా సినిమాల్లో చేసింది. అయితే ఏ ప్రయత్నం ఫలించలేదు. అయినా తెలుగు వారి ట్రీట్‌మెంట్ గౌరవ మర్యాదలు నచ్చాయంటుంది. పైగా తెలుగులోనే స్థిర పడతానంటోంది. అయితే రచన చాలా తెలివైన పిల్ల. మీ ఫెయిల్యూర్స్‌కి కారణం ఏంటి? అని అడిగితే... "స్పష్టంగా నా అందమే! ఒక విధంగా నేను చాలా అందంగా వుండటం కూడా డిస్‌క్వాలిఫికేషనే!" అంటోంది.*

*(ఏ రూట్లో ఆలోచిస్తోందో మరి!)*

మనిషికి పక్షవాతమేంటీ అసలు ఆ దేవుడికి కనికరం లేదు" అంటూ గుక్కపెట్టి ఏడ్వసాగింది. అందరూ వచ్చి శాస్త్రిగార్ని చూసి శారదని కాత్యాయిన్ని పలకరించి వెళ్ళారు. ఏం చేస్తారమ్మా కష్టాలొచ్చినప్పుడే నిలదొక్కుకోవాలి అంటూ ఉచిత సలహా ఒకటి పడవేసి వెళ్ళిపోయారు బంధువులంతా.

ఆ కాలనీ వాళ్ళంతా ఏదో తమకి తోచినట్టుగా ఏదో ఒక సలహా యిచ్చేవాళ్ళు. శారద ఊహించలేదు తండ్రికి ఆ పరిస్థితి వస్తుందని. ఒక కంపెనీలో మామూలు గుమాస్తాగా పని చేసే తండ్రి, సంపాయించినది యింటి అవసరాలకి తన చదువుకే ఖర్చు పెట్టాడు. తన అవసరాలకంటూ ఏమి దాచలేకపోయాడు. తండ్రి మంచాన పడి పదిహేను రోజులవుతోంది. అప్పటిదాకా ఆఫీసు వాళ్ళిచ్చిన డబ్బుతో ఇల్లు గడిచింది తండ్రి మందులకు ఉపయోగపడింది.

మరో నాలుగు రోజుల తర్వాత తిండికి కూడా వెతుక్కునే పరిస్థితి వస్తుంది అన్న ఆలోచన రాగానే ఉలిక్కిపడింది శారద.

తండ్రి ఎంతో కష్టపడి తనని చదివించాడు. అలాగే తనూ అన్నిట్లోను ఫస్ట్ తెచ్చుకుంది అయినా సరే తనకిప్పుడు ఎవరు పిలిచి జాబివ్వరు. తండ్రి ఆఫీసు వాళ్ళు కూడా నీ తండ్రి బ్రతికుండగా నీకు జాబ్ ఇవ్వకూడదు అని చెప్పేశారు. రేపనేది తలుచుకుంటేనే బాధగా ఉంది ఇప్పుడేమి చెయ్యాలి దేవుడా అనుకుంటూ నిద్రలోంచి లేచి పచార్లు చెయ్యసాగింది శారద.

అంతే ఆమె మెదడులో ఒక ఆలోచన రూపు దిద్దుకుంది వెంటనే నిద్రకుపక్రమించింది.

* * *

నిద్రలేచిన కాత్యాయిని ప్రక్కన కూతురు లేక పోవటంతో కంగారు పడింది. ఎక్కడికి పోయింది యిది. కొంపతీసి ఇక ఈ యింట్లో ఏమి లేదు అంటూ ఎవడితోనన్నా 'శివ శివా' అంటూ తన పాడు ఆలోచనకి చెంపలేసుకుంటూ ఎదురుగా పెరట్లో గాడిపొయ్యి పెడుతున్న కూతుర్ని చూసి "శారదా ఎంటే చేస్తున్నావు" అంటూ అక్కడికి వెళ్ళింది.

"అమ్మా ఈ రోజు మనం ఓ వ్యాపారం చేస్తున్నాం" అంది.

"వ్యాపారమా? బ్రాహ్మలకి వ్యాపారమేంటే విచిత్రంగా. అయినా అడవాళ్ళం ఏం చేస్తామే" అంది బుగ్గలు నొక్కుకుంటూ.

"అవునమ్మా నిజంగా యిది ఆడవాళ్ళు చెయ్యగలిగిన వ్యాపారమే. ఇన్నాళ్ళు నాన్న కష్టపడి సంపాదిస్తే మనం హాయిగా తిన్నాం. ఈ రోజు నుండి మనం కష్టపడి నాన్నని సుఖపెడదాం కష్టపడటమంటే మనం కొండపగల కొట్టనవసరం లేదు. యిల్లు కట్టనవసరం లేదు. రోజూ మనం తినటానికి చేసుకునేవి కొంచెం ఎక్కువ చేసి అమ్ముకోవడమే" అంది.

"అంటే ఎంటే పూటకూళ్ళ పనా." అంది ఒకింత వెటకారంగా.

"అమ్మా దానికి నువ్వేదయినా పేరు పెట్టు. ఇప్పట్లో మనకి తెలిసింది ఇది ఒక్కటే కదా ప్రస్తుతానికి యిది చేద్దాం! ఇవ్వాళ కాకపోయినా రేపయినా నాకు ఉద్యోగం వస్తుంది. అప్పుడు మానేద్దాం! ప్రస్తుతానికి మన యిల్లు గడవాలి నాన్నకి నయం చేయించాలి. అందుకు చాలా డబ్బు కావాలి. మనం దీని వల్ల ఎక్కువ డబ్బు గడించకపోయినా, మన అవసరాలకై ప్రక్క వాళ్ళని అడుక్కోవల్సిన పని లేకుండా పోతుంది ఏమంటావ్" అంది.

కూతురి మాటలు కాత్యాయినిని ఆలోచనల్లో పడవేశాయి.

"అది సరేనే మనం యిలా తినుబండారాలశాల పెడితే....."

"అమ్మా! దీన్ని హోం ఫుడ్స్ అనాలి" అంది.

"సరేలే ఏదో ఒకటి. హోం ఫుడ్స్ పెడితే మన దగ్గర ఎవరయినా కొంటారా! అయినా పెట్టడానికి

పెట్టుబడికి మన దగ్గర డబ్బులేవి" అంది.

"ఎందుకు కొనరు. యిక్కడ ఉండే వాళ్ళందరూ వండుకోవడం మానేసి హోటళ్ళ మీద పడి బ్రతకటం నేర్చి చాలా కాలమయ్యింది. చాలా దూరం వెళ్లి కొనుక్కోవటం కంటే ప్రక్కనే ఉన్న మన దగ్గరికే వస్తారు. పెట్టుబడి అంటావా నాన్న నాకు కొన్న గొలుసు తాకట్టు పెట్టి వ్యాపారం చేద్దాం. పరిస్థితులు బాగుంటే మళ్ళీ కొనుక్కోవచ్చు. ఏమంటావు" అంది తల్లిని ఉద్దేశించి.

"నేననేది ఏముంది తల్లి మనం ఏపని చేసినా ఆ పైవాడి కృప మనకి ముఖ్యం" అంది.

"ఉంటుందమ్మా ఆయన కృపా ఉంటుంది, మన శ్రమా ఉంటుంది. మనకి మంచి ఆధారం లభిస్తుంది." అంది గుండెల నిండా నిండిన స్థిరమైన దృఢసంకల్పంతో.

* * *

"ఇది విన్నారా ఝాన్సీగారు.... శాస్త్రిగారమ్మాయి శారద హోంఫుడ్స్ సెంటర్ పెట్టిందట. మంచి లాభాలు వస్తున్నాయంట. ఈ కాలనీ వాళ్ళంతా తిండికి మొహం ఎరుగని వాళ్ళలా ఆ శారద కొంప మీద ఎగబడటమేనంట. ఇదేం చోద్యమమ్మా బ్రాహ్మల కుటుంబంలో పుట్టి వ్యాపారం గీపారమని. నాకు వళ్ళు మండుతోందనుకోండి" వర్ధనం ఝాన్సీతో తన అక్కసంతా వెళ్ళబోసుకుంది.

"కూటి కోసం కోటి విద్యలండీ బాబు, మొగుడు మూలన పడేసరికి ఆ కాత్యాయిని ఇదో ఇలా డ్రామాలాడుతోంది మీరేమయినా అనండి మనం మాత్రం వాళ్ళ దగ్గర ఏమీ కొనకూడదూ" ఏమంటారు అంది ఝాన్సీ.

"నా ప్రాణం పోయినా కొనను సుమండీ. నే మాటన్నానంటే మాటే" అంది.

వాళ్ళిద్దరి మాటలు లోపల నుండి ఝాన్సీ భర్త పరాంకుశం విన్నాడు. "ఒక మనిషి పచ్చగా ఉందంటే చూసి ఓర్వలేరు కదా ఈ అడవాళ్ళు" అనుకుని మనసులోనే తిట్టుకున్నాడు.

ఆ రోజు వర్ధనం యింటికి చుట్టాలొచ్చారు. వాళ్ళు సడెన్‌గా వచ్చేసరికి వర్ధనంకి వాళ్ళకి తినడానికి ఏం చేసి పెట్టాలో తెలియలేదు. పోని బయటనుండి తెప్పిద్దామా అంటే ఇంట్లో పిల్లలుగాని భర్తగానీ లేరు. తెగ కంగారు పడింది వర్ధనం.

అంతలో శారద హోం ఫుడ్స్ ఘుమఘుమలు ముక్కు పుటాలకి తగిలి వచ్చిన వాళ్ళని టీ.వి చూస్తుండమని, గబగబా శారద యింటి వైపు అడుగులు వేసింది.

"చాలా బాగున్నాయి వర్ధనం నువ్వింట్లో చేశావా" అడిగారు వచ్చిన వాళ్ళు. "కాదండి మా కాలనీలో కొత్తగా హోం ఫుడ్స్ పెట్టారు. అక్కడ నుంచి తెచ్చాను" చెప్పలేక చెప్పింది.

"ఏమండీ వెళ్ళేప్పుడు పిల్లలకి తినడానికి ఏమన్నా తీసుకెళదామండి చాలా రుచిగా ఉన్నాయి" అంది వచ్చినావిడ భర్తతో.

"అలాగే" అంటూ ప్లేటులో మిగిలిన చిన్న ముక్కని కూడా పరపరా నమిలేశాడు ఆమె భర్త.

* * *

"ఝాన్సీ నువ్వు చెపితే నమ్మవు గాని ఎంత కమ్మగా ఉన్నాయో పదార్థాలు నామటుకు నాకు ఎంత తిన్నా ఇంకా తినాలనిపిస్తూనే ఉందనుకో" అంది వర్ధనం ఝాన్సీతో.

"ఆ మరేంటనుకున్నావు. కాత్యాయిని వంటలంటే మాటలా బ్రహ్మాండంగా చేస్తుంది. పీనుగయినా ఏనుగయిపోవల్సిందే ఆమె చేతి టేస్టుకి" అంది ఝాన్సీ.

"వీళ్ళ దుంపలు తెగ మొన్నేగా తల్లీ కూతుళ్ళని తెగ తిట్టిపోశారు. ఇప్పుడేంటీ అంత పొగడటం మొదలెట్టారు. రెండు సామ్రాజ్యాలు జయించొచ్చుగాని రెండు కొప్పుల దగ్గర మాత్రం అర నిమిషం కూడా కూర్చోకూడదు మతితో పాటు ప్రాణం కూడా పోతోంది" అనుకుని అక్కడ నుండి లేచి వెళ్ళిపోయాడు పరాంకుశం.

* * *

శారద ఆశించినదానికన్నా 'హోంఫుడ్స్' బాగా పికప్ అయ్యింది. ఆర్థికంగా ధన బలం పెరిగింది. శాస్త్రిగారికి ఆరోగ్యం నయమయ్యింది. ఊర్లో ఏ ఫంక్షన్ జరిగినా... ఏ పెళ్ళి జరిగినా శారద వంటకాలకే డిమాండ్. తల్లీ కూతురు కలిసి స్థాపించిన ఓ చిన్న కుటీర పరిశ్రమలాంటి 'హోంఫుడ్స్' మరో రెండూర్లలో బ్రాంచ్‌లు కూడా తెరిచింది, అదీ రెండేళ్ళ లోనే.

కృషి ఉంటే మనుషులు ఋషులవుతారంట
సాధన ఉంటే సాధించలేనిది ఏమీలేదంట

మనస్సు నిశ్చలంగా ఉంటే ఆ మనిషి సంకల్పం తప్పక సిద్ధిస్తుందంట. అలాగే శారద తను తన కుటుంబం కోసం ఓ మంచి పనిని ప్రారంభించి సమాజంలో అత్యున్నత శిఖరాలకు చేరింది. ఆ కాలనీ వాసులందరికీ ఆదర్శప్రాయమైంది.

అందుకే అందరూ తమ పిల్లల్లో శారద తెలివిలో కొంచెమయినా ఉండాలని కోరుకుంటున్నారు.

"ఆరోగ్యం కుదటపడినాకా ఆఫీసుకు రండి" అంటూ వచ్చిన మేనేజర్ ఆహ్వానాన్ని తిరస్కరించాడు శాస్త్రిగారు.

"అయ్యా తప్పుగా అనుకోకండి నా కూతురి ఎకౌంట్స్ చూడటానికి నాకు టైమ్ చాలటం లేదు. ఇక ఆఫీసు కేమి వస్తాను" అన్నాడు.


రెండేళ్ళలోనే 'హోం ఫుడ్స్'తో విజయదుంధుబి మ్రోగించిన శారదకి సన్మానాలనేకం జరిగాయి. ఆ కాలనీ వాళ్ళందరూ వాళ్ళమ్మాయికే ఈ సన్మానం జరిగినట్టుగా ఫీలయ్యారు.

కాత్యాయిని, శాస్త్రి ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

లోకల్ టీ.వి. వాళ్ళు అడిగిన ఇంటర్వ్యూలో "కృషి, పట్టుదల, చేసేవాటికి నాణ్యత శుచి, శుభ్రంగా చేస్తే యిలాంటి 'హోం ఫుడ్స్' యింకా అభివృద్ధి చెందుతాయని" తెలిపింది.

ఇన్ని సంపాయించుకుంటున్న మీరు భవిష్యత్తులో పెళ్ళి చేసుకుంటారా అని అడిగిన ప్రశ్నకి. "పి.జి చేసి ఏదో చిన్నపాటి ఉద్యోగం చేద్దామనుకున్న నేను, యిలా వ్యాపారంలోకి వస్తాననుకోలేదు, అలాగే పెళ్ళి కూడా నా మనసు తెలిసి నన్నర్థం చేసుకునే వ్యక్తి వస్తే చేసుకుంటానేమో" అంది సిగ్గుపడుతూ.

కాత్యాయిని, శాస్త్రి ఆనంద బాష్పాలు రాల్చారు. కాలనీ వాసులందరూ గట్టిగా చప్పట్లు కొట్టారు. నడిచి వస్తున్న శారద వారి కళ్ళకి అపరకుబేర సరస్వతిలా కనిపించింది. ❋



## ప్రేమికుడు

ఆనందం సినిమా తరువాత శ్రీనువైట్ల పేరు అందరికీ వినిపిస్తోంది. కారణం ఆ సినిమాలో శ్రీను కనపర్చిన ప్రతిభా విశేషాలే!

ప్రస్తుతం టాకాఫ్‌ద ఇండస్ట్రీగా వున్న దర్శకుల్లో ఇతగాడు ముఖ్యుడే!

ఇతని మీద నమ్మకంతోనే ఇ.వి.వి. తన కొడుకును శ్రీను చేతుల్లో పెట్టాడు. ప్రేమ కథల ప్రవాహంలో ఏ తీరానికి చేరతాడో ఈ శ్రీను?

(ట్రెండ్ మారిస్తే పోలా?)



## ఇండివిడ్యువాలిటీ

రేవతి మంచినటిగా వుంటున్నపుడే సురేష్‌మీనన్‌ని పెళ్ళి చేసుకుంది. తర్వాత డైరెక్టర్ స్థానాన్ని అధిరోహించింది. ఇప్పుడు టి.వీ సీరియల్స్ చేస్తూనే మరో్రపక్క రచనా వ్యాసంగం చేపట్టింది. ఆమె మాటల్లో "జీవితంలో డిపెండెన్స్ అంటే నాకు పరమ అసహ్యం. ఎందుకంటే ఎవరూ మనతో ఎప్పుడూ తోడురారు. మనల్ని మనమే కాపాడుకుంటూ బతకాలి. దానిని ఆత్మరక్షణ అనండి. ఇంకేమైనా అనండి స్వతంత్ర భావాలు గల మనుషుల్నే ఇష్టపడతాను" అంటోంది రేవతి.

*(స్వతంత్ర భావాలు మగవారికి మాత్రం వుండకూడదా!)*

చూస్తున్నాడు.

అయిదు పది నిమిషాలయిపోయింది.

"డాక్టరమ్మ వచ్చేలోగా అతనెళ్ళిపోతాడేమో! అతన్నాపడం ఎలా?" అన్న ఆలోచనలు అతన్ని ఉక్కిరి బిక్కిరి చేసేస్తున్నాయి.

మరో అయిదు నిమిషాలయ్యాయి.

"ప్చ్! డాక్టరమ్మ కొండమీంచి కిందికొచ్చే సరికే బోలెడు టైమవుతుంది. ఈలోగా వీడెళ్ళిపోతాడు!" అసహనంగా అనుకున్నాడు చంద్రయ్య.

మరో రెండు నిమిషాలకల్లా గౌతమిరాలేదు గానీ, పోలీసు జీప్ వచ్చి సెలూన్ ముందు ఆగింది. ఆగీ అగ్గానే అందులోంచి ఓ ఎస్సై ఇద్దరు కానిస్టేబుల్స్ దిగారు. వాళ్ళని చూడగానే చంద్రయ్య కళ్ళు తళుక్కుమన్నాయి. ఒక్క అంగలో వాళ్ళ దగ్గరకెళ్ళాడు.

"నమస్కారం సార్!" అన్నాడు ఎస్సైకి విష్ చేస్తూ.

"నువ్వు... నువ్వు... చంద్రయ్యవా..?" అన్నాడు ఎస్సై.

"అవున్‌సార్ నేనే డాక్టరమ్మగారికి ఫోన్ చేసింది." అన్నాడు చంద్రయ్య వినయంగా.

"వాళ్ళలో ఎవరతను..!" సెలూన్‌లోకి చూస్తూ అన్నాడు ఎస్సై.

చంద్రయ్య లోపల కుర్చీలో కూర్చున్నతన్ని చూపించాడు. బిలబిల్లాడుతూ పోలీసులంతా లోపలికెళ్ళారు.

లోపలున్న వాళ్ళు కొందరు ఆశ్చర్యంగానూ, కొందరు భయంగానూ చూశారు. ఓనరు కంగారుగా ఎస్సైకెదురొచ్చి విష్ చేశాడు. అది అతను పట్టించుకోకుండానే కుర్చీలో కూర్చున్నతని జుట్టు పట్టి వెనక్కి తిప్పాడు. అతను ఒణికిపోతుంటే...

"పదరా స్టేషన్‌కి...." అన్నాడు.

అతను బిత్తరపోతూ ఏదో చెప్పబోయినా ఎస్సై వినిపించుకోలేదు.

అప్పుడే లోపలికొచ్చిన చంద్రయ్య మరింత బిత్తరపోయాడు. కారణం అతను చూపించిన వ్యక్తి తను అంతకుముందు చూసిన వ్యక్తి కాదు.

"సార్...సార్...అతను కాదు" అన్నాడు కంగారుగా.

"ఏవిఁటి" కళ్ళు చిట్లించాడు ఎస్సై.

చంద్రయ్య మళ్ళీ చెప్పాడు.

ఎస్సై అతన్ని వదిలేసి చంద్రయ్య మీద విరుచుకుపడ్డాడు.

"ఏం... తమాషాగా వుందా...!" అంటూ మండి పడ్డాడు.

"కాదు సార్! అతను ఇదే కుర్చీలో కూర్చున్నాడు!" దాదాపు ఏడుస్తున్నట్టు అన్నాడు చంద్రయ్య.

అప్పుడే గౌతమి కూడా వచ్చింది. విషయం విని సెలూనతన్ని అడిగింది వివరాలు.

"అతనా! అతను వచ్చాడు గానీ మళ్ళీ ఎందుకో వద్దంటూ వెళ్ళిపోయాడు. ఏమయింది సార్" అన్నాడతను.

"చూశారా సార్ వాడు వాడే... మీరొస్తున్నారని తెలిసి పారిపోయాడు" ఖచ్చితంగా అన్నాడు చంద్రయ్య.

"నిజమే ఇన్‌స్పెక్టర్! మీరెలాగైనా అతన్ని పట్టుకోవాలి" అంది గౌతమి.

ఎస్సై తలపంకించి సెలూనతన్ని, చంద్రయ్యనీ ఏవో కొన్ని ప్రశ్నలు వేశాడు. ఆ పరిసరాలన్నీ వెతికాడు.

"ఇంకా ఎక్కడున్నాడు. వాడెప్పుడో పారిపోయుంటాడు" దిగులుగా అన్నాడు చంద్రయ్య.

అందరికీ నీరసం వచ్చేసింది.

"ఛ! వాడు దొరికితే మనికి చాలా విషయాలు తెలిసేవి" దిగులుగా అంది గౌతమి.

"చూద్దాం! ఈ చంద్రయ్య సాయంతోనే అతన్ని పట్టుకుంటాను" అంటూ ఓ శపథం లాంటిది చేసి వెళ్ళిపోయాడు. గౌతమి, చంద్రయ్యా కూడా కదిలారు.

మరి కాస్సేపటికి అక్కడే ఉన్న ఓ సిమెంట్ పైప్‌లోంచి పిల్లిలా బైటికొచ్చాడు సెలూన్‌లోంచి పారిపోయిన వ్యక్తి.

"వాణ్ని అంతం చెయ్యందే వదలను" అని పళ్ళుకొరుకుతూ జనంలో కలిసిపోయాడు.

**(ఇంకా వుంది)**

